ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 18 డిసెంబరు , 2024 | పేజీలు :07

## గంజాయి పెంపకం చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**ప్రజాపక్షం/ముత్తారం :** సులభంగా డబ్బు సంపాదన కోసం ఇంటి ఆవరణంలో ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు . వివరాల్లోకి వెళ్ళితే ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలో లోని ముత్తారం వడ్డెర కాలనీ ప్రాంతంలో నివాసం వుంటున్న గట్టయ్య (50) వ్యవసాయంకూలీగా పనిచేస్తూనే మరింత సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. రేపాల గట్టయ్య తన ఇంటి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సుమారు 23 గంజాయి మొక్కలను పెంపకం చేపట్టారు. అందులో 8 గంజాయి మొక్కలను ఎండబెట్టి విక్రయించేందుకు సిద్ధం చేశాడు. కాగా గంజాయి మొక్కలను పెంచుతున్నట్లుగా పోలీసులకు అందిన సమాచారం మేరకు మంగళ వారం ఎస్సై నరేష్, మండల వ్యవసాయ అధికారి అనూష, స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, రాజేందర్‌తో కలిసి ముత్తారం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ రేపాల గట్టయ్య నివాసం వద్దకు వెళ్లి గంజాయి మొక్కలను ఇంటిలో ఆవరణంలో తనిఖీ చేయ డంతో గంజాయి మొక్కను గుర్తించి. సదరు మొక్కలను పెంపకం చేపట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని నిందితుడి పై పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ పంచనామ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి అనూష, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ డెయిరీ భారీగా పన్ను ఎగవేత!



- రీ అసెస్‌మెంట్ చేయకపోవడంతో లక్షల్లో బల్దియా ఆదాయానికి గండి
- కార్పోరేషన్‌కు రూ.20 లక్షల మేర ఆదాయం మైనస్
- రికార్డుల్లో స్టేట్ గవర్నమెంట్ సంస్థగా నమోదు
- నల్లగొండ పంచాయతీ పరిధిలో ట్యాక్స్ మినహాయింపు కేటగిరీలో డెయిరీ

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ డెయిరీ యాజమాన్యం స్థానిక సంస్థలకు రూ.లక్షల్లో ప్రాపర్టీ ట్యాక్స్ ఎగ్గొడుతోంది. కరీంనగర్ పద్మనగర్‌లో నిర్వహించే భారీ ప్లాంట, కమర్షియల్ బిల్డింగ్స్‌కు నామమాత్రపు ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లిస్తోంది. తిమ్మాపూర్ మండలం నల్లగొండలో ఉన్న ప్లాంట్‌కు అసలే ట్యాక్స్ చెల్లించడం లేదు. బల్దియా, పంచాయతీ ఆఫీసర్లు కుమ్మక్కయ్యే కరీంనగర్ డెయిరీ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కరీంనగర్ కార్పోరేషన్‌కు ఏటా సుమారు రూ. 20 లక్షల మేర ఆదాయానికి గండి పడుతుండగా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామ పంచాయతీ ఖజానాకు ఏటా రూ.2 లక్షల మేర రాకుండా పోతోంది.

**62 ఇంటి నెంబర్లపై రూ.87 వేలు**

కరీంనగర్ డెయిరీలో ఆఫీసు బిల్డింగ్స్, మిల్క్ స్టోర్ రూంలు, సీడ్ ఫ్యాక్టరీ రూం, ప్లాంట్, 12 రెసిడెన్షియల్ క్వార్టర్స్‌తో పాటు మెయిన్ రోడ్డు వైపు 34 షెట్టర్లు కలిపి మొత్తం 62 ఇంటి నెంబర్లు ఉన్నాయి. ఇందులో సీడ్ ఫ్యాక్టరీ రూం పేరిట ఆరునెలల ప్రాపర్టీ ట్యాక్స్ రూ.10,748, మిల్క్ స్టోర్ బిల్డింగ్‌కు రూ.3775 మినహా మిగతా అన్ని బిల్డింగ్స్‌కు రూ.వెయ్యి లోపే ట్యాక్స్ ఉంది. కరీంనగర్ డెయిరీ పరిధిలోని నిర్మాణాల్లో అత్యధికంగా 34 షెట్టర్లు ఉండగా, ఒక్కో షెట్టర్‌కు కేవలం రూ.227 చొప్పున మొత్తం రూ.7718 ప్రాపర్టీ ట్యాక్స్ మాత్రమే వసూలు చేస్తున్నారు. మొత్తంగా 62 ఇంటి నెంబర్లపై కలిపి ఆరునెలలకు రూ.43,693, ఏడాదికి రూ.87,386 మాత్రమే వసూలవుతోంది. పద్మనగర్ గ్రామ పంచాయతీలో ఉన్నప్పటి లెక్కతోనే గ్రామ పంచాయతీలో ఉన్నప్పటి లెక్కతోనే ఇప్పటికీ చెల్లిస్తున్నారు. రెండేళ్ల క్రితమే కార్పోరేషన్ రెవెన్యూ విభాగం అధికారులు రీఅసెస్ మెంట్ చేసి కొత్త ట్యాక్స్‌ను నిర్ధారించాల్సి ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. తెలంగాణ మున్సిపల్ యాక్టు 2019లోని సెక్షన్ 94 ప్రకారం కరీంనగర్ డెయిరీలోని నిర్మాణాలను కొలతలు వేసి ట్యాక్స్ వేస్తే రూ.20 లక్షల మేర వసూలు కానున్నాయి.

**ఇండస్ట్రీని స్టేట్ గవర్నమెంట్ బిల్డింగ్స్‌గా నమోదు**

కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అనేది ప్రభుత్వ రంగ సంస్థ కాదు. కానీ కార్పోరేషన్ ప్రాపర్టీ ట్యాక్స్ రికార్డుల్లో యూసేజ్ టైప్ అనే కాలమ్‌లో కరీంనగర్ డెయిరీ బిల్డింగ్స్‌ను కమర్షియల్ /ఇండస్ట్రియల్ అని పేర్కొనాల్సి ఉండగా స్టేట్ గవర్నమెంట్ అని నమోదు చేశారు. ప్రాపర్టీ ట్యాక్స్ తక్కువ వచ్చేలా చేసేందుకే ఇలా స్టేట్ గవర్నమెంట్ బిల్డింగ్స్‌గా నమోదు చేశారని తెలుస్తోంది.

**నల్లగొండ మెగా డెయిరీకి ట్యాక్స్‌లేదు**

కరీంనగర్ డెయిరీకి తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామ పంచాయతీ పరిధిలో మెగా డెయిరీ ఉంది. ఇ పంచాయతీ రికార్డుల ప్రకారం 1176 ఇంటి నెంబర్‌పై ఉన్న ఈ ప్లాంట్‌కు 2019లో ఏప్రిల్ 1న అసెస్‌మెంట్ చేశారు. యూసెజ్ టైప్ అనే కాలంలో ఇండస్ట్రియల్ అని, బిల్డింగ్ క్లాసిఫికేషన్‌లో ఆర్ సిసి విత్ సెకండ్ ఫ్లోర్ అని సైతం పేర్కొన్నారు. కానీ జీరో ట్యాక్స్ విధించి మినహాయింపు కేటగిరీలో చేర్చారు.

# బ్యాంకు రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ః** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం లతో కలిసి రాజంపేట తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తో పాటు ఇతర తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖల ద్వారా జిల్లాలోని 105 స్వయం సహాయక సంఘాలకు మంజూరైన 6 కోట్ల 89 లక్షల రూపాయల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ కమిటీ క్రింద ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల మహిళలకు భాగస్వామ్యాన్ని కల్పిస్తూ పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పన పనులను అప్పగించడం ద్వారా సంఘాల బలోపేతానికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్లు, ఇతర గుర్తించబడిన వ్యాపారాలలో అభివృద్ధి చెందేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ పరిధిలో బాల్యవివాహాలు జరగకుండా పర్యవేక్షిస్తామని మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి





**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. బోధన్ పట్టణంతో పాటు రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్‌లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికి తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించి సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు ? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పొరపాట్లకు తావు లేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్ మొబైల్ యాప్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసముంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకొస్తే అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్‌లోపొందుపర్చాలన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమీషనర్ వెంకట్‌నారాయణ, రుద్రూర్ ఎంపీడీఓ సురేష్‌బాబు ఉన్నారు.

## నందిపేట్ ఎస్ఐను సన్మానించిన బిజెపి నాయకులు

ప్రజాపక్షం/నందిపేట్:నందిపేట్ మండల పోలీసు స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ చిరంజీవిని మంగళవారం మండల బిజెపి నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాగ సురేష్, గాండ్ల నర్సాగౌడ్, గంగాధర్ గౌడ్, ముత్యం, హన్మాండ్లు, గాదె రవి, గంగాసాగర్, నరేందర్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే

ప్రజాపక్షం/సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని కోనపూర్ పెంబట్ల గ్రామాల్లో మంగళవారం ఎంపిడివో చౌడారపు గంగాధర్ నర్సరీలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను పరిశీలించారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను గుర్తించడంలో ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావివ్వకూడదని సర్వే బృందాలకు సూచించారు. సర్వే ప్రక్రియ సజావుగా సాగేందుకు గ్రామాలకు చెందిన పంచాతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామదుగు రవి, పంచాయతీ కార్యదర్శులు నరేష్, తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజు, గంగాధర్, కారోబార్లు వంశీపాల్గొన్నారు.

## కేజి వీల్స్‌తో రోడ్డు పైకి వస్తే సీజ్ చేస్తాం

ప్రజాపక్షం / మల్లాపూర్ : పంట పొలాలు దుక్కి దున్నేందుకు ఉపయోగించే కేజీ వీల్స్ ట్రాక్టర్లు తారురోడ్డుపై ప్రయాణిస్తే పట్టుకుని సీజ్ చేస్తామని తహశీల్దార్ వీర్ సింగ్ అన్నారు. కేజి వీల్స్ ట్రాక్టర్ యజమానులు కేజి వీల్స్‌తో ట్రాక్టర్లను తరలించే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని కేజి వీల్స్‌తో రోడ్డు ఎక్కితే పట్టుకుని సీజ్ చేసి యజమానిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఎంఆర్‌పిఎస్ మహిళా అధ్యక్షురాలిగా అనూష



ప్రజాపక్షం/కరీంనగర్:మానకొండూర్ మండల ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలిగా మహంకాళి అనూష నియామకమయ్యింది. మంగళవారం మానకొండూర్ మండలం ఎంఆర్‌పిఎస్ మహిళా సమావేశాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దమ్మగళ్ల లతలు హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. రానున్న రోజుల్లో అన్ని పార్టీలు మహిళలకు 30 శాతం టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మానకొండూర్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మహంకాళి అనూషను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుంపల్లి శివకుమార్, కలపెల్లి కళ్యాణ్ కుమార్, దావు అంజలి, హారతి, పుష్ప రేఖ, రేణుక, పుల్లమ్మ, అరుంధతి, లాస్య తదితరులున్నారు.

## డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా పొలంలో వరి విత్తడం

అధికారి రామచందర్



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల అర్బన్ మండలంలోని హస్నాబాద్ గ్రామ రైతు దూడ గంగాధర్ పొలంలో మంగళవారం రోజున డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా పొలంలో వరిని విత్తడంకార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి రామచందర్ సందర్శించారు. ఇట్టి కార్యక్రమంలో సాగు విధానంను, లాభాలు రైతులకి తెలియజేశారు. లాభాలు : 1.విత్తన మోతాదు 15 నుంచి 18 కిలోలు ఆదా అవుతుంది. 2. పంట ఏడు నుంచి పది రోజులు ముందు కొత్తకి వస్తుంది.3. నారు పెంపకం నారు పీకడం నాట్లు వేయడం పని ఉండదు కాబట్టి సాగు ఖర్చు ఎకరానికి 2500 మంది 3000 రూపాయల వరకు తగ్గుతుంది.4. మొక్కల సాంద్రత సరిపడా ఉండటం వలన దిగుబడి 10 నుండి 15 శాతం వరకు పెరుగుతుంది. 5. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్త వచ్చు.6.కూలీల కొరతను అధిగమించవచ్చు కూలీలపై ఆధారపడడం తగ్గుతుంది. 7. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో పంట కాలం కోల్పోకుండా నీరు అందుబాటులో ఉన్నప్పుడే పంటను సాగు చేసుకునే అవకాశం ఉంది. 8.ఈ పద్ధ తి వానకాలం కంటే యాసంగికి చాలా అనుకూలంగా ఉంటుందని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి రామచందర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల మండల వ్యవసాయ అధికారి వినీల, వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు, రైతులు బత్తుల సతీష్, చింతనూరి దామోదర్ రావు, భీమరావు, భూమారావు, రాజేందర్ రావు, కడుపు గ ంగన్న, ఎండి అక్తర్, రాజయ్య, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

## కార్మికుల డిపెండెంట్‌లకు ఎఐటియుసి పరామర్శ

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సోమవారం రాత్రి అరెస్ట్ ఐన మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లను ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి పరామర్శించారు. మంగళవారం ఆయన పోలీసు స్టేషన్ లో ఉన్న మారుపేరు బాధితులను పరామర్శించి అనంతరం మాట్లాడుతూ సింగరేణి లో మారుపేర్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు అందరు కలిసి హైదరాబాద్ లో సింగరేణి భవన్ కు వెళ్లి సి అండ్ ఎండి కి వారి బాధను చెప్పుకునేందుకు వెళ్ళే క్రమంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ లు వారిని హైదరాబాద్ కు వెళ్ళకుండా సోమవారం రాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ లో ఉంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వారు అరెస్ట్ ఐన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కు తెలిసిన వెంటనే వారి ఆదేశాల మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి మారుపేరు డిపెండెంట్ బాధితులను కలిసి పరామర్శించిన అనంతరం వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరైంది కాదని, వారిని వదిలి పెట్టాలని పోలీసు అధికారులతో మాట్లాడడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా గత ప్రభుత్వం మారుపేరు కల్గిన కార్మికుల పేర్లను స్వంత పేర్లు గా మారుస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇంత వరకు వారికి ఉద్యోగాలు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు స్వంత పేరు తో ఉద్యోగాలు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజ్యాంగాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

లగచర్ల ఘటనపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మంగళవారం ఆ పార్టీ కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల దళిత గిరిజనులు తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని ప్రభుత్వం రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో కొడంగల్‌లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలతో రైతన్నల భూములను లాక్కొని ఆదానీకి, తన అల్లుడికి అప్పజెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా నిరంకుశంగా, పాశవికంగా పేద రైతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు చేస్తోందన్నారు. కొండగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతులపై చేస్తున్న అరాచకాలను , అణిచివేతను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారన్నారు. అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతులను జైలులో పెట్టి వారి చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుంచి వారిని కాపాడాలని అంబేద్కర్‌కు విన్నవించారు. వెంటనే వారిపై కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ రవీందర్‌సింగ్, కార్పోరేటర్లు బండారి వేణు, కంసాల శ్రీనివాస్, గందె మాధవి మహేష్, జంగిలి సాగర్, దిండిగాల మహేష్, కరీంనగర్ రూరల్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్, నాయకులు దీకొండ కుల్దీప్ వర్మ, షౌకత్, గంగాధర చందు తదితరులున్నారు.

## ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన మృతుడు భూంపల్లి బాలకృష్ణ కుటుంబానికి 5 లక్షల రూపాయల స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు చెక్ ను సేల్స్ మేనేజర్ మాపోలు అరుణామోహన్ గౌడ్ మంగళవారం అందజేశారు.గత ఎనిమిది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గుండారం గ్రామానికి చెందిన భొంపల్లి బాలకృష్ణ మృతి చెందాడు. దీంతో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు ఆయన సతీమణి రజితకు 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కాగా బాలకృష్ణ రెండు సంవత్సరాల క్రితం స్టార్ ఇన్సూరెన్స్ లో పాలసీ చేశాడు. దీంతో ఎనిమిది నెలల క్రితం మృతి చెందడంతో అతని కుటుంబానికి స్టార్ ఇన్సూరెన్స్ వా రు 5 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో సేల్స్ మేనేజర్ మాపోలు అరుణమోహన్ గౌడ్ మరియు సీనియర్ అడ్వైజర్ కొండి రమణ వేముల శంకర్ మేకల తిరుపతి వే ముల సతీష్ లు పాల్గొన్నారు. ఇన్సూరెన్స్ తో కుటుంబాలకు కూడా లాభం చేకూరుతుందని మాపోలు అరుణ మోహన్ గౌడ్ తెలిపారు.

## భేటీ బచావో.. భేటీ పడావోపై అవగాహన



ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా మహిళాభివృద్ధి, పిల్లల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి మండలం తుమ్మెనాల గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం భేటి బచావో, భేటి పడావో పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, భేటి బచావో భేటి పడావో పథకం గురించి, ఆడపిల్లల చదువు ప్రాముఖ్యత గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మొబైల్ సోషల్ మీడియా దుష్ప్రచారం, బాల్య వివాహాల నిషేధ చట్టం, మహిళా రక్షణ చట్టాల గురించి వివరించారు. హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లు 100, 112, 181, 14567, 2098 సఖీ సేవలు, అంగన్వాడీ సేవలు, సీనియర్ సిటిజన్స్ గురించి వివరించారు. అదే విధంగా పని ప్రదేశాలలో మహిళలకు లైంగిక వేధింపుల చట్టం పోస్టర్‌ను తహశీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో రవీందర్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మెనాల జెడ్పిహెచ్ ఎస్ హెచ్ఎం, ఎస్. వేణుమాధవ్, జిల్లా మహిళా సాధికారత సభ్యులు గౌతమి, స్వప్న,హేమశ్రీ, సఖీ కేంద్రం నుండి అనురాధ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎసి సెలూన్ ప్రారంభం

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బూత్ అధ్యక్షుడు పసునూరి కిరణ్‌కు చెందిన నూతన ఏసి సెలూన్‌ను మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు సురభి నవీన్ ప్రారంభించారు. కుల వృత్తిని చేసుకుంటూ పార్టీలో చురుకైన కార్యకర్తగా పని చేస్తున్న బూత్ కమిటీ అధ్యక్షులుగా పని చేస్తున్న బూత్ కమిటీ అధ్యక్షులుగా పనిచేస్తున్న కిరణ్, సతీష్‌లను సురభి నవీన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బాయి లింగారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్ రెడ్డి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్, బిజెవైఎం కోరుట్ల మండల కార్యదర్శి రాహుల్ గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, గుంటుక నాగరాజు, ప్రశాంత్, పాల్గొన్నారు.

## రిటైర్డ్ పోలీసు అధికారుల సేవలు ఆదర్శనీయం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:ఇటీవల నూతనంగా పోలీసు శాఖలో చేరిన అధికారులకు రిటైర్డ్ పోలీసు అధికారుల సేవలు ఆదర్శమని కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మొహంతి అన్నారు. కరీంనగర్ విద్యానగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో మంగళవారం రిటైర్డ్ పోలీసు అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి కరీంనగర్ పోలీసు కమిషనర్‌తో పాటు ప్రొబేషనరీ ఐపిఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులంతా దాదాపు 35 నుంచి 40 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సేవలందించారన్నారు. వారి సేవలు ఎంతో గొప్పవన్నారు. ఎన్నో సంఘ విద్రోహ శక్తులకు ఎదురొడ్డి పోరాడడం కారణంగానే ప్రస్తుతం శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. కొంత మంది అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. ఇటీవల మరణించిన రిటైర్డ్ అధికారుల కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. రిటైర్డ్ పోలీసు అధికారుల అసోసియేషన్‌లో చేరి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 40 మంది అధికారులను పోలీసు కమిషనర్ పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. రిటైర్డ్ పోలీసులు అధికారులు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసిపి గోపతి నరేందర్, టూటౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిటైర్డ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు రాజమౌళి, ముంతజా, మల్లయ్య, లింగయ్య ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి లింగి వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ..

**ప్రజాపక్షం/తలమడుగు:**తలమడుగు మండలం సాయి లింగి వృద్ధాశ్రమంలో మంగళవారం సామాజిక కార్యకర్త పసుపుల రాజు తన కుమారుడు మణికంఠ ప్రసాద్ పుట్టిన రోజు పురస్కరించుకోని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ..ప్రతి ఒక పుట్టినరోజులకు వృధా ఖర్చులు చెయ్యకుండా వృద్ధులకు సహాయం చెయ్యాలనే ఉద్దేశ్యం తో చలి కాలం దృష్టి లో పెట్టుకుని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చెయ్యడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది శ్రవణ్ కుమార్ జాదవ్,దొంత ప్రవీణ్ తదిత రులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**ప్రజాపక్షం/తలమడుగు:**తలమడుగు మండలం రుయ్యడి గ్రామానికి చెందిన బొజ్జ రాజు కు మంజూరైన 60,000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం తలమడుగు మాజీ జెడ్‌పిటిసిలు గోక గణేష్ రెడ్డి,బొల్లారావు బాబాన్న,మాజీ ఎంపిపి కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ అందజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పి టిసి మాట్లాడుతూ ..మంత్రి సీతక్క బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ సహకారంతో మండల అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలోమాజీ ఎంపిటిసివెంకన్న యాదవ్,మాజీ గ్రామీణ బ్యాంక్ అధికారి గోనేల చందర్,నిట్టడి అ శోక్ ,లోక ప్రవీణ్ రెడ్డి,గాజుల సాంబశివ్ ,రా వు ల నారాయణ గ్రామస్తులు తదితరులున్నా రు.

## వైకుంఠ రథం బహూకరణ

ప్రజాపక్షం/కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి రామచంద్రం మధుకర్, మచ్చింద్ర, అనిల్‌లు వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు దేవమ్మ లింబయ్య గౌడ్ ల జ్ఞాపకార్థం గ్రామానికి ఏదైనా చేయాలని ఆలోచనతో గ్రామాలలో చనిపోయిన వారిని తీసుకువెళ్లడానికి వైకుంఠ రథాన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్ అంజయ్య, కార్యదర్శి అనిల్ కుమార్‌లకు గ్రామస్థుల సమక్షంలో అందజేశారు. వీరిని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి అభివృద్ధి అధికారి యం. నాగలేశ్వర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** డిసెంబర్ 18న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు ఎస్‌సి వర్గీకరణ కమిషన్ వినతుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎస్‌సిఅభివృద్ధి అధికారి యం.నాగలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్‌సివర్గీకరణ కోసం రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నందు కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీం అక్బర్ షెడ్యూల్డ్ కులాల ప్రతినిధుల నుండి ఎస్‌సి వర్గీకరణ పై వినతులు స్వీకరిస్తారని, ఎస్‌సి వర్గీకరణ పై జరిగే బహిరంగ విచారణ కార్యక్రమానికి ఆసక్తి గల ఎస్సి వర్గాల సభ్యులు వచ్చి తమ అభిప్రాయాలు తెలియజేయాలనిఎస్‌సిఅభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మెరుగుపర్చుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పని తీరు గత కొన్ని మాసాలుగా గణనీయంగా మెరుగైందని, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా మన పనితీరును ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న కంటి శస్త్ర చికిత్సలు, డెంటల్ సేవలు, ఆర్థోపెడిక్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు, సైకాలజీ సేవలు, డయాగ్నొస్టిక్ హబ్ మొదలగు అంశాలను ప్రజలు విస్తృతంగా వినియోగించేలా చూడాలని అన్నారు. క్షయ వ్యాధి నివారణ కోసం జిల్లాలో 100 రోజుల పాటు చేపట్టిన నిక్షయ శిబిర కార్యక్రమం అమలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వీలైనంత ఎక్కువ మంది క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి పరీక్షల నిర్వహించాలని, నిక్షయ శిబిర ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో గర్భిణి మహిళలకు అందుతున్న 102 వాహన సేవలు పక్కాగా ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ తక్కువగా నవోదయ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. డెలివరీలకు సంబంధించి ఎం సిహెచ్ పోర్టల్ లో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, నవంబర్ 30 వరకు జరిగిన డెలివరీ ల వివరాలను డిసెంబర్ 31 లోగా అప్లోడ్ చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. మన ఆస్పత్రులకు వచ్చే రోగులతో మన సిబ్బంది ప్రవర్తన సరిగా ఉండే విధంగా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు సిబ్బందికి అవసరమైన శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రుల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. జిల్లాలో ఆసుపత్రుల విస్తరణ అభివృద్ధి కోసం చేపట్టిన వివిధ రకాల పనుల పురోగతి అంశాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ సివిల్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అక్రమ పట్టా రద్దు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన



**ప్రజాపక్షం/ముత్తారం :** తన భర్త తనకు తెలియకుండా తమ భూమిని వేరే వారికి పట్టా చేశాడని వృద్ధ తండ్రితో కలిసి ముత్తారం తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కోండ్ల చంద్రకళ అనే మహిళ బైఠాయించి నిరసన వ్యక్తం చేసింది. తన భర్త రవీందర్ మరో మహిళతో సంబంధం పెట్టుకొని కోటిన్నర రూపాయల విలువజేసే భవనాన్ని నిర్మించి గత కొంత కాలంగా అందులో అమెతోనే ఉంటున్నాడని తెలిపారు. అయితే తమకు సంబంధించి వ్యవసాయ భూమిలో తాను కాస్తు సాగిస్తున్నామని తెలిపింది. అయితే ఈ భూమి విషయంలో తనకు తెలియకుండా అమ్మేందుకు వీలు లేకుండా చర్యలు తీసు కోవాలని గతంలో తహశీల్దార్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపింది. తనకు విడాకులు ఇవ్వకుండానే తన భర్త రవీందర్ తమకు చెందిన వ్యవసాయ భూమిని ఇతరులకు అమ్మాడని తెలిపింది. తమ భూమి తమకు తెలియకుండా అమ్మ కూడదని ఫిర్యాదు చేసినప్పటికీ తహశీల్దార్ వేరే వాళ్లకు ఎలా పట్టాచేశారని ప్రశ్నించారు. తనకు ఇద్దరు పిల్లలున్నారని, భూమి ఇతరులకు అమ్మడంతో తాము జీవనం ఎలా కొనసాగించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ఇతరులకు చేసిన పట్టాను రద్దు చేయాలని ఆమె కోరింది.

# ఇల్లు కాలిపోయి రోడ్డున పడ్డ కుటుంబానికి చేయూత..



**ప్రజాపక్షం/లోకేశ్వరం** :మండలంలోని బిలోలి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు మొత్తం కాలిపోయి..కట్టుకునే బట్టలు..బియ్యం ,పప్పులు అల్యూమినియం వస్తువులు బీరువాలో ఉన్న డబ్బులు మొత్తం కాలిపోయిన గడ్ చంద బుర్ర సాయన్న(బాగపూర్) కుటుంబానికి చెందిన మా అమ్మానాన్న ఫౌండేషన్ అధ్వర్యంలో 50 కేజీల బియ్యం,పప్పులు,నూనె,నిత్యవసర వస్తువులు ,దుప్పట్లు,బట్టలు యం.ఆంజనేయులు అందజేయడం జరిగింది.అలాగే బిలోలి గ్రామానికి వెళ్లి మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇట్టు కాలిపోయిన సాయన్న కుటుంబానికి సహాయం చేయడం గమనించిన అక్కడి శ్రీరామ యూత్ బిలోలి గ్రామం సాయన్న కుటుంబానికి 5000 రూపాయలు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సవిత నర్సింగ్ రావు,మాజీ సర్పంచ్ ముత్తన్న వీడీసి అధ్యక్షుడు శ్రీనివాస రావు,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్‌రావు,ప్రభాకర్ రావు,భోజన్న జలంధర్ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులను నార్మల్ డెలివరీకి ప్రోత్సాహించాలి

### ✻ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వసంతరావు.



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది గర్భవతులను గుర్తించి వారికి అన్ని విధాల చెకప్‌లు చేయించి నార్మల్ డెలివరీ కొరకు గవర్నమెంట్ హాస్పిటల్‌కు ప్రోత్సాహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత రావు అన్నారు. మంగళవారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకు సమీక్ష సమావేశం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అన్ని కేంద్ర ఆరోగ్య పథకాల లక్ష్యాలను సాధించాలని లేని ఎడల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వోలు డాక్టర్ రజిత, డాక్టర్ అంజలి, డిడిఎం కార్తీక్, సిహెచ్‌వో బాలచంద్రం, రాజకుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర స్వామి పల్లకిసేవ



**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ముగింపు రోజు గ్రామ మహిళలు మంగళహారతులు, భజన భక్తుల కీర్తనల నడుమ గ్రామ ప్రధాన వీధుల గుండా చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలతో పల్లకిసేవ సాగింది. అర్చకులు ప్రసాద్ జోషి, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను గ్రామాభివృద్ధి కమిటి నిర్వహిస్తుంది.

## రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఎర్ల విజయలక్ష్మి




**ప్రజాపక్షం /బాన్సువాడ :**రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శిగా బాన్సువాడ పట్టణానికిచెందిన ఎర్ల విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని హరిహర కళాభవన్‌లో మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలీల సంఘ సభ్యుల అభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తానన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం / బాన్సువాడ :**నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సాయికుమార్ గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలును పోగొట్టుకోవడంతో మంగళవారం మండల అధ్యక్షుడు సున్నం సాయిలు ఎన్ఆర్‌ఐ బిజెపి నాయకులు కోనేరు శశాంక్ అందజేసిన పదివేల రూపాయలు కార్యకర్తకు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సున్నంసాయిలు, వడ్లసతీష్, రాములు, శ్రీనివాస్ రావు, మల్లేష్ తదితరులున్నారు.

## మ్యాక్స్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఆర్థిక సాయం..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :**సారంగాపూర్ మండల కేంద్రంలోని కౌట్ల బి గ్రామానికి చెందిన సాధు మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మ్యాక్స్ లో సభ్యుడు అయినందున మ్యాక్స్ రెడ్డి సభ్యులందరూ కలిసి బాధిత కుటుంబానికి పరామర్శించి మానవత దృక్పథం తో లక్ష రూపాయల ఆర్థిక సహాయం తన కుమారులకు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మ్యాక్స్ అధ్యక్షుడు నకిరెడ్డి నరసారెడ్డి,ఉపాధ్యక్షుడు అయిర భోజరెడ్డి,కార్యదర్శి ఎలి పెద్ది భూమారెడ్డి,కోశాధికారి గాజు లక్ష్మారెడ్డి,డైరెక్టర్లు పాతయిరా పోతారెడ్డి,వంగ గోవింద్ రెడ్డి,సాదు రామ్ రెడ్డి,లక్కడి మోహన్ రెడ్డి,అట్ల సత్యపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఒ

ప్రజాపక్షం/తాండూర్ : తాండూర్ మండలంలోని బోరేపల్లి పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి ఎం. మల్లేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరుకు సంబంధించిన సమాచారం ఉపాధ్యాయులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించి వారి నైపుణ్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు రుచికరమైన, ఆహారాన్ని అందించాలన్నారు. మోనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీటీం అవగాహన



ప్రజాపక్షం/బోధన్‌: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో మహిళల పట్ల జరిగే నేరాలపై టీ. సేఫ్ యాప్‌కు గాని, డయల్ 100కు గాని ఫిర్యాదులు చేయవచ్చన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, జైజై చట్టం, సైబర్ నేరాల గురించి షీ టీం సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, షీ టీం సిబ్బంది విజయ్, పోలీస్ సిబ్బంది సుజాత, తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

ప్రజాపక్షం/కోటగిరి: పోతంగల్ మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా కోటగిరి ఎస్సై సందీప్ మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా సోమవారం రాత్రి టిప్పర్‌లో ఇసుకను తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిపై ఉపేక్షించేది లేదని, చట్టరిత్యా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై సందీప్ హెచ్చరించారు.

## చెకుముకిలో కోట-గిరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/కోటగిరి: ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 14,15,16వ తేదీల్లో జరిగిన చెకుముకి రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాల పోటీల్లో కోటగిరి మండల విద్యార్థులు ప్రతిభ చూపారు. కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో భాతి అమృత, హలవత్ భూలి, కానుగుల సాత్విక్ పాల్గొని తమ ప్రతిభను చూపారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైట్ టీచర్లు ఎం.డి సాలేహా, ఎస్.జ్యోతి లక్ష్మి, ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# పత్తి నరసింహారెడ్డి జయంతి ఉత్సవాలు



ప్రజాపక్షం/ జైపూర్ : డిసెంబర్ 17 మంగళవారం.. మంగళవారం రోజున జైపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1985 నుండి 2000 సంవత్సరం వరకు ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించి గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన స్వర్గీయ పత్తి నరసింహారెడ్డి జయంతి డిసెంబర్ 17న పురస్కరించుకొని దుబ్బపల్లి ఇండియన్ గ్యాస్ గోదాం నుండి దుబ్బపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకి అయినా జ్ఞాపకార్థం పూర్వ విద్యార్థులందరూ కలిసి కమాన్ ఏర్పాటు చేసి ఆయన భార్య విశ్రాంత ఉపాధ్యాయురాలు ఆయన మధుర బాయి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించడం జరిగిందని పూర్వ విద్యార్థులు అంబల్ల రవి తెలియజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు చెప్పడం వల్లనే అనేకమంది విద్యార్థులు ఉన్నత పదవులలో ఉద్యోగాలలో ఆర్థికంగ స్థిరపడ్డామని అన్నారు. గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు శంకర్ రావు ప్రకాష్ రావు మాట్లాడుతూ చిన్నప్పుడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తు పెట్టుకొని అయినా పేరు మీద కమాన్ ఏర్పాటు చేసి శ్రమదానంలో రోడ్డు లేక ఇబ్బంది పడుతూ పాఠశాలలకు వచ్చే విద్యార్థిని విద్యార్థుల కోసం రోడ్డు నిర్మిస్తే 24 సంవత్సరాల తర్వాత ఆయన జ్ఞాపకార్థం రోడ్డుకి ఆయన పేరు పెట్టుకోవడం దానికి కమాన్ ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. విద్యార్థులకే కాకుండా ఉపాధ్యాయులకు కూడా అయినా సలహాలు సూచనలు జీవితంలో ఎదగడానికి స్థిరపడడానికి చాలా ఉపయోగపడే విధంగా ఉండేవని, ఆయనతో ఉన్న సత్సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి, జైపూర్ ఎపిపి వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి తో పని చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, ఇతర ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులు, దుబ్బపల్లి గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు నేస్తం వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/జన్నారం : రైతు నేస్తం కార్యక్రమాన్ని మండలంలోని రైతులు వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకుడు బి. ప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున జన్నారం మండలంలోని పోనకల్ రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ యాసంగి పంటలలో సస్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, డాక్టర్ ఎస్. మాలతి యాసంగి పంటల సస్య సంరక్షణ చర్యలపై చేసిన పలు సలహాలు, సూచనలను రైతులు పాటించాలని కోరారు. అనంతరం రైతు వేదిక సమీపంలో నిర్వహిస్తున్న డీఆర్‌వి వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి తప్పు, తాలు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని సంగీత, విస్తరణ అధికారులు త్రిసంధ్య, దివ్య, సాయి, లవన్ కుమార్, అక్రమ్, రైతులు పాల్గొన్నారు.

# దిలావర్పూర్ కెజిబివిని సందర్శించిన జిల్లా విద్యాధికారి



ప్రజాపక్షం/దిలావర్పూర్ : దిలావార్పూర్ మండలకేంద్రంలోని కెజిబివిని పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మంగళవారం రోజు ఉదయం పూట పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల హాజరు,ఉపాధ్యాయుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు సిఆర్టిలు,ఇద్దరు పిజిసిఆర్టిలు,ఒక పిఈటి, ఒక ఏఎన్ఎం మొత్తం నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ పాఠశాలలో హాజరయ్యారని ఆయన తెలియజేశారు. కామన్ డైట్ మెనూ యొక్క అమలును పరిశీలించారు. తరగతుల నిర్వహణ,సరుకుల నిర్వహణ,భోజనం తయారీ మొదలగు అంశాలను పరిశీలించారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులను కలిసి పరీక్షలపై మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులందరు కష్టపడి చదివి,100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు.పాఠశాల సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యం పట్ల వారి భోజన ఏర్పాట్లు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ,జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెజిబివిని పాఠశాలల సమన్వయకర్త సలోమిక రణ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలుల చేయాలి..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : తెలంగాణ దివ్యాంగుల జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం స్థానిక టీఎన్జీవో భవనంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కన్వీనర్ సట్టి సాయన్న మాట్లాడుతూ జిల్లాలోని ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగినది ఈ యొక్క జేఏసీ తరుపున జిల్లాలోని దివ్యాంగులందరినీ ఏకతాటికి తీసుకోవడానికి ఈ యొక్క జేఏసీ ఉద్దేశం,రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో 4016 నుండి 6000 కు పెంచుతామని అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణము 2016 చట్టం ఇంప్లిమెంట్స్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది ఇచ్చిన ప్రకారంగానే వెంటనే అమలు చేయాలి అదేవిధంగా ప్రతి వికలాంగునికి వచ్చేనెల కొత్త రేషన్ కార్డు వచ్చే లోపల జిల్లాలోని వికలాంగులందరికీ 35 కిలోల రేషన్ కార్డ్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కర్యనిర్వాక కార్యదర్శి టి.ముత్యం కోశాధికారికే భగవాన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.నరసయ్య,ముధోల్ నియోజకవర్గం ఇన్చార్జిలు ఎస్కే.భాస్కర్ పంచగుడి మహేష్ బోజారెడ్డి,పాపయ్య,కే.నరసయ్య గాంధారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ముందస్తు అరెస్ట్..



ప్రజాపక్షం/ఖానాపూర్ : తెలంగాణ ఏఎన్ఎం అసోసియేషన్ పిలుపు మేరకు హైదరాబాదులోని కమిషనరేట్ ముందు మంగళవారం నిర్వహించ తలపెట్టిన ధర్నాకు తరలి వెళ్లకుండా ఏఎన్ఎంలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ ప్రభుత్వం తమను వెంటనే రెగ్యులర్ చేయడంతో పాటు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ,యోచన,స్వాతి,పద్మ,విమల,గంగమణి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులకు సంకెళ్ళు




ప్రజాపక్షం/మందమర్రి : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల చేతులకు బేడీలు వేసి, అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ నాయకుడు రవీందర్ అన్నారు. లగచర్ల గ్రామంలో అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిన రైతులను విడుదల చేయాలని నిరసిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు టిఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో రైతులు ఆనందంగా ఉన్నారని, రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక తన సోదరులకు అనుచరులకు రైతుల భూమాలను అక్రమంగా లాక్కోవాలని ప్రయత్నిస్తూ ఫార్మసిటి ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట.. పోలీసులను ఉసిగొలుపుతూ నిశిరాత్రి వేళ రైతులను అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగే వరకు రైతు పక్షాన టిఆర్ఎస్ శ్రేణులు పోరాటాలు గల్లి నుంచి ఢిల్లీ దాకా కొనసాగుతాయని రేవంత్ రెడ్డి సర్కార్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిపల్లి సంపత్, డాక్టర్ రాజా, కొంగల తిరుపతిరెడ్డి, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 19న మినీ జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్‌: జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో ఈనెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ. రవికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ కరీంనగర్ సంస్థ ఆధ్వర్యంలో మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలలో పని చేసేందుకు 40 ఫార్మసిస్ట్ పోస్టులకు పిసిఐ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో పాటు డి, బి ఫార్మసీ కలిగి ఉండాలని, 50 కస్టమర్ సపోర్ట్ అసోసియేట్, 100 జూనియర్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు ఎస్ఎస్‌సి, ఇంటర్ లేదా ఏదేని డిగ్రీ కలిగి ఉండాలని, 18 నుండి 30 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440514962, 9502786438, 9160608476 నెంబర్ లలో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

ప్రజాపక్షం/మోర్తాడ్‌: నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి మోర్తాడ్ ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ.. వాహనదారులు ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సైకిల్ మోటార్ లే గాని, పెద్ద పెద్ద వాహనాలు గాని నడిపే సమయంలో మద్యం సేవించరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు. అలాగే వాహనాలు నడిపే వారి వద్ద ఆ వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని పత్రాలు లేకుండా వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని అన్నారు. తను నడిపే వాహనానికి సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ వెల్ఫేర్ అభివృద్ధి కోసం కృషి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : మైనార్టీ వెల్ఫేర్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎండబ్ల్యుఓ కృష్ణవేణి అన్నారు. బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగోరావు నుంచి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారిగా కృష్ణవేని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనార్టీ వెల్ఫేర్ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అధికారుల సమన్వయంతో పని చేసి మైనార్టీ వెల్ఫేర్‌ను ముందుకు తీసుకెళ్లే విధంగా పని చేస్తామన్నారు. బడ్జెట్ రిలీజ్ కాగానే లబ్ధిదారులకు అందేలా చూస్తామన్నారు.

# 'పోలీస్ అక్క' పేరుతో ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళా కానిస్టేబుల్ ఎంపిక

* జిల్లా షీ టీం ఆధ్వర్యంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అక్క కార్యక్రమం
* కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్‌పి అఖిల్ మహజన్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జిల్లా షీ టీం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ అక్కా కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి అఖిల్ మహజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాలో మహిళా రక్షణకు ప్రథమ బాద్యతగా తీసుకుంటూ మహిళ రక్షణయే ధ్యేయంగా జిల్లా షీ టీం ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలుచేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే పోలీస్ అక్క పేరుతో జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళా కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన వారు షీ టీంకు సహాయకంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ విద్యార్థులకు పోక్సో యాక్టు, సెక్సువల్ హారాస్‌మెంట్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళా చట్టాలపై అవగాహన కార్క్రమాలు చేపట్టడంతో పాటుగా విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారు సంప్రదించే విధంగా షీ టీం, డయల్ 100, పోలీస్ అక్క నెంబర్లు ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా వేదికగా విద్యార్థినిల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళలు, విద్యార్థినిలు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీం నెంబర్ 8712656425కు పిర్యాదు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరగుతుందని ఎస్పీ తెలిపారు.

# మోకాళ్లపై నిలబడి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సంఘీభావం



**ప్రజాపక్షం/కరీంనగర్:** సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎనిమిదో రోజు మోకాళ్లపై నిలబడి, బతుకమ్మ ఆడుతూ సమగ్ర శిక్షణ ఉద్యోగులు వినూత్న నిరసన వ్యక్తం చేశారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరహరి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ గతేడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షను సందర్శించి అధికారంలోకి రాగానే వందరోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విస్మరించడం బాధాకరమన్నారు. ప్రధాన డిమాండ్లు మినిమం టైమ్ స్కేల్, జీవిత బీమా, హెల్త్‌కార్డులు, మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అత్యంత దుర్భర జీవనం గడుపుతున్న వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ సమ్మె శిబిరాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సందర్శించి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా సమగ్ర శిక్ష ఉద్యోగులకు అండగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గుండా రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, రవిచంద్ర, బి.శ్రీకాంత్, కేజిబివి ప్రత్యేకాధికారులు ఎం.అజిత, బి.రమాదేవి, ఎన్.పూర్ణిమ గౌతమి, పి.మాధవి, పి.కిరణ్ జ్యోతి, ఎం.స్వప్న, సునీత, కవిత, భార్గవి, లావణ్య, సుప్రియ, రజిత, పుష్కరాణి, మధులత, వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి.రమేష్ తదితరులున్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం నిర్ణయించాలి

ఆశా వర్కర్ల బస్సు జాత డిమాండ్

సిఐటియు ఆద్వర్యంలో ఆశా వర్కర్ల భారీ కళా ప్రదర్శన

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఆశా వర్కర్లకు ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 గా నిర్ణయించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 నుంచి 31 వరకు తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త బస్సు జాత మంగళవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సంధర్బంగా జిల్లాలోని ఆశా కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. కరీంనగర్‌లోని గీతా భవన్ చౌరస్తా నుంచి ఆశావర్కర్లు డప్పు నృత్యాలు, బతుకమ్మ, బోనాలు, కోలాటం, డిమాండ్లను ప్రదర్శిస్తూ భారీ కార్మిక ప్రదర్శనను కలెక్టరేట్ వరకు నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టరేట్ వద్ద ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరేళ్ల శ్రీలత అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. బస్సు జాత బృందం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.జయలక్ష్మి , ఆర్.నీలాదేవి, కోశాధికారి గంగమణి, ఉపాధ్యక్షులు ఆర్.సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, పద్మ, రాష్ట్ర నాయకులు బాలమణిలు మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో భాగంగా గత 19 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ఆశా వర్కర్ పనిచేస్తున్నారని, ఇప్పటికీ ప్రభుత్వం ఆశాలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమేనన్నారు. ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు పనిలో ఉండాలని, లేకపోతే పారితోషికాలు తగ్గించి రాస్తామని అధికారులు బెదిరిస్తున్నారన్నారు. ప్రతి దాంట్లో టార్గెట్లు విధించి ఆశలను ప్రభుత్వం వేధిస్తోందన్నారు. వెట్టిచాకిరీ చేస్తున్నా ఆశాలు అడుకుతున్న ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు మాత్రం నిర్ణయించడం లేదన్నారు. ఆశాల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. పనికి ప్రతిఫలం లేనందున ఆశాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు తీవ్రమైన పనిభారం పెరిగి జీవితాలు కూనరిల్లుతున్నాయన్నారు. ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలను గుర్తించి రూ.18 వేల వేతనం ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుంద రెడ్డి, కోశాధికారి జి.రాజేశం, ఉపాధ్యక్షుడు యు.శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి, నగర కన్వీనర్ పుల్లె మల్లయ్య, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు రంగవేణి శారద, ఉపాధ్యక్షులు రాజమణి, శంకరమ్మ, లక్ష్మి , సరిత తదితరులున్నారు.

# క్షేత్రస్థాయిలో అక్రమాలపై ఫలితాలుండేలా చర్యలుండాలి

నేర సమీక్షలో కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కమిషనరేట్ వ్యాప్తంగా అధికారులంతా విసిబుల్ పోలీసింగ్ ప్రాముఖ్యత పెంచాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. గ్రామాలు, వార్డులు సందర్శించి ప్రజలతో సమావేవమయ్యే సందర్బంలో స్థానికంగా ఉండే అక్రమ కార్యకలాపాలపై ఆరాతీయాలన్నారు. పోలీసుల చర్యలు క్షేత్రస్థాయిలో ఫలితాలనిచ్చే విధంగా ఉండాలని సూచించారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం కమిషనరేట్‌లోని అన్ని విభాగాల అధికారులు, పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలతో సిపి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలంతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ విధులను మరింత పటిష్టంగా మెరుగు పరిచామన్నారు. నైట్ పెట్రోలింగ్‌లో భాగంగా నైట్ డ్యూటీ ఆఫీసర్, నైట్ రౌండ్ ఆఫీసర్, నైట్ పెట్రోలింగ్ ఆఫీసర్, నైట్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులను నియమించి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. డయల్ 100 ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదులను వాస్తవంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఫిర్యాదులు ఎక్కువగా అందే ప్రాంతాలపై దృష్టి పెంచాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను గమనించాలన్నారు. ప్రతి నెలవారీగా సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు ప్రజలను మోసం చేసే వారిపై కచ్చితంగా షీట్లను తెరవాలన్నారు. ఇటీవల అక్రమ గంజాయి రవాణా, వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు ఇప్పటికే కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామని, దాని సహాయంతో క్షేత్రస్థాయిలో దృష్టి కనబరిచి ఎన్‌డిపిఎస్ యాక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి పట్టుబడిన సమయంలో వారిపై నమోదు చేసిన కేసు వీగిపోకుండా నిందితుడికి శిక్ష పడే విధంగా టిజినాబ్ వారు జారీ చేసిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ, అడ్డుకట్ట వేసేందుకు సైబర్ వారియర్‌లను నియమించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, పెడింగ్ కేసులు, అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, పేకాట స్థావరాలు గుర్తించుట, ఆడేవారిని పట్టుకోవడం తదితర వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపిఎస్ యాదవ్ వసుంధర పౌరెబి, అడిషినల్ డిసిపి ఎ.లక్ష్మి నారాయణతో పాటుగా ఏసిపిలు శ్రీనివాస్, నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్ జి.విజయ్ కుమార్, వేణుగోపాల్, కాశయ్య, మాధవిలతో పాటుగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు తదితరులున్నారు.

# సీనియర్ పాత్రికేయుడికి సన్మానం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రముఖ దినపత్రికలలో పనిచేస్తూ,కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ నిర్మల్ జిల్లా వ్యవస్థాపకులు అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ ను నిర్మల్ జిల్లా పెన్షనర్ల భవనంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం లో నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి.రాధిక,నిర్మల్ జిల్లా ఖజానా అధికారిని సరోజ,పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లిందన్నల ఆధ్వర్యంలో శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన 24 సంవత్సరాలుగా ప్రాతికేయ రంగంలో,సామాజిక సేవల అందజేస్తున్న సేవలను వక్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు ప్రజాప్రతిని పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్ర మ్యాప్‌లపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి..

ఖానాపూర్ మండలంలోని గ్రామాలలో గ్రామపంచాయతీల వారిగా పోలింగ్ కేంద్రాల మ్యాప్ లపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఖానాపూర్ ఎంపీడీవో సునీత అన్నారు.మంగళవారం పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం నందు పోలింగ్ కేంద్రాల మ్యాప్ లను ప్రదర్శించారు.ఈ మ్యాప్ లలో తప్పులు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో తెలియజేయాలని,అలాంటి వాటిని సరి చేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రత్నాకర్‌రావు,సిడిపిఓ సునీత,పంచాయతీ కార్యదర్శులు,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం పెండెం కిషన్ అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా బిక్ష వడ్డించారు. అయ్యప్ప స్వాములు కిషన్ స్వామిని గురుస్వాములు ఘనంగా ఆశీర్వదించారు. కిషన్ మాట్లాడుతూ ఈ ఆలయంలో ప్రతి ఏటా ఈ బిక్ష సాంప్రదాయం కొనసాగిస్తున్నానని తెలిపారు. 25 మంది స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. స్వాములకు బిక్ష ఏర్పాటు చేసే కార్యక్రమం నాకెంతో సంతృప్తిని ఇచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, గురుస్వామి శేషం నరసింహాచార్యులు, అలాగే అయ్యప్ప స్వాములు బొల్లి శ్రీనివాస్, స్వామి పెసరు సంతోష్, స్వామి బుల్లి రంజిత్, స్వామి రాజ్ కుమార స్వామి బాలయ్య, స్వామి గోపినాథన్, స్వామి సందబోయిన హరీష్, స్వామి నాగరాజు, స్వామి శ్రీనివాస్, స్వామి సదానందం, స్వామి అనిల్, సాయి, అనిల్ తదితరులున్నారు.

# పిఆర్‌టియు టిజి కార్యదర్శిగా గాలి మంజుల

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ పట్టణంలోని ధన్గర్ వాడి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటిగా విధులు నిర్వర్తిస్తున్న గాలి మంజులను పిఆర్‌టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ పిఆర్‌టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతి రెడ్డి నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ధన్యవాదాలు తెలియజేస్తూ పిఆర్‌టియు తెలంగాణ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు మోచిగణేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్లలో రైతులపై కేసులు చేయడాన్ని నిరసిస్తు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మోచి గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెప్పుకుంటూ రైతులకు బేడీలు వేసి జైలుకు పంపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తు ప్రశ్నించిన వారిపై కేసులు నమోదుచేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రైతులపై నమోదు చేసిన కేసులను మాఫీ చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, చాకలి సాయిలు,గౌస్, మహేశ్, నర్సింలు గౌడ్, జీవన్, అనిల్, సాయిలు, లక్ష్మ ణ్, మొగులయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ కాసిపేట :** లాగచర్ల రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని మాజీ జెడ్పిటిసి పల్లె చంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలకేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో లగచర్ల ఘటనకు నిరసనగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లె చంద్రయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మాజీ ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల రైతులను తీవ్రవాదులుగా సంకెళ్ల వేసి, జైళ్లలో నిర్బంధించి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి నెల రోజులుగా బెయిలు మంజూరు కాకుండా చేస్తూ, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రైతు కుటుంబాలను హింసించడం దారుణమని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడే బాదు, మాజీ ఎంపిటిసి కొండ బత్తుల రామచందర్, మాజీ ఉప సర్పంచులు బోయిని తిరుపతి యాదవ్, సూర్య ప్రకాష్, మోటూరి వేణు, రాంటెకి వాసుదేవ్, లంక లక్ష్మ ణ్, జాడీ రామచందర్, అక్కపల్లి బుగ్గరాజు, అగ్గి సత్తయ్య, ఏనుగు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నెన్నెల :** లగచర్ల రైతుల అరెస్ట్ కు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా షాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సాగర్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ ఇబ్రహీంలు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బెల్లంపల్లి మాజీ ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. లగచర్ల రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల రైతులను తీవ్రవాదులుగా సంకెళ్ల వేసి, జైళ్లలో నిర్బంధించి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి నెల రోజులుగా బెయిలు మంజూరు కాకుండా చేస్తూ, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రైతు కుటుంబాలను హింసించడం దారుణమని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/జన్నారం :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ రాష్ట్రంలోని రైతులపై అక్రమ కేసు లు పెట్టి అరెస్టులతో వేధింపులకు గురి చేస్తుందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతులకు న్యాయం చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల బిఆర్ఎస్ నాయకులు సుల్వ జనార్ధన్, ఫజల్ ఖాన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, భరత్ కుమార్, సుతారి వినయ్, రాగుల శంకర్, ఆంద్ర పురుషోత్తం, కడార్ల నర్సయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** లగచర్ల రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనతో రైతన్నలపై అక్రమ కేసులను నమోదు చేశారని ఆరోపించారు. రైతులను దృష్టిలో ఉంచుకొని వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



**ప్రజాపక్షం/బోధన్:** లగాచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి నెలరోజుల పాటు జైల్లో నిర్బంధించడాన్ని బోధన్ బీఆర్ఎస్ పార్టీ నిరసిస్తూ బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగాచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డ ఇగ్రీ ప్రయోగించడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అంద చేయడం జరిగిందన్నారు. రైతులను అక్రమ నిర్బంధం చేసి గిరిజన రైతులకు బేడీలు వేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వంపైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి సిగ్గు వచ్చి లగాచర్ల రైతులను బేషరత్తుగా విడుదల చేసి క్షమాపణలు చెప్పే విధంగా బుద్ధి ప్రసాదించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, నాయకులు బెంజరి గంగారాం, రజాక్, రవి శంకర్ గౌడ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం / నందిపేట్ :** ంది పేట్ మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పాలనపై నాయకులు వినతి పత్రం ఇచ్చారు. రైతులపై దమనకాండ, పేదల భూములు లాక్కోవడం వంటి వాటిపై నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారి పైన థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణచివేత విధానాలకు నిరసనగా జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దురంకారంతో, దురు బుద్ధితో, స్వయంగా లాక్కోవాలని చూసిన ముఖ్యమంత్రికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురు నిలబడి నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో మా భూములు మాకే ఉండాలని ఎవరికి ఇచ్చేదే లేదని భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా నిరసన పోరాటం తెలిపిన లగచర్ల రైతులపై ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బహుజనులపై జరుగుతున్న అరాచకాలు బెదిరింపులు మహిళలని కూడా చూడకుండా అక్రమంగా కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ తత్వం అని పేర్కొన్నారు. ఇలాంటి అమానవీయ, అణచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కాంపల్లి హన్మాండ్లు, పిఎసిఎస్ చైర్మన్ వెంకట మాధవరావు, నల్ల శ్యామ్, అలి శెట్టి రవీందర్, అశోక్ రావు, బల భక్తుల కిషన్, కచ్చు కొమురయ్య, గోవిందుల జలపతి, కలకోట సత్యం, మారం రాజశేఖర్, బొజ్జనపు శ్రీనివాస్, బోయబోతు గంగాధర్, ఆవారి చందు రత్నం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. కేటిఆర్ ఆదేశాల మేరకు లగచర్ల రైతులకు అండగా ఈ కార్యక్రమం చేపట్టారు. సియం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను మరిచి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసిన అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని కాలరాస్తూ దళితులను గిరిజనులను మోసం చేస్తున్నారని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు,మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగా రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ రావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సాగి సత్యం రావు, నాయకులు సాంబారి గంగాధర్, అరవింద్ మరిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్తకు ఫోటో ఉంది




**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామ రైతులపై కేసులు పెట్టి 35 రోజులు జైల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ పిలుపు మేరకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆదేశానుసారం చిగురుమామిడి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. 40 రోజులుగా తాము చేయని తప్పుకు శిక్ష అనుభిస్తున్నారన్నారు. అన్యాయంగా తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుండగా ఇవ్వమని చెప్పిన పాపానికి లగచర్ల గ్రామ గిరిజన రైతులు, దళిత రైతులు, బలహీన వర్గాల రైతులను దాదాపు 30 రోజుల పై చిలుకు జైల్లో పెట్టి సంకెళ్లు వేసి థర్డ్ డిగ్రీని ప్రయోగించిన దుర్మార్గపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదన్నారు. తెలంగాణలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలు, అణచివేతల నుంచి కాపాడాలని విన్నవించారు. అమానవీయ, అణచివేత విధానాలను మానుకోవాలని ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మామిడి అంజయ్యతో పాటు నాయకులు పెనుకుల తిరుపతి, సాంబారి కొమురయ్య, దుడ్డెల లక్ష్మి నారాయణ, పెసరి రాజేశం, ముక్కెర సదానందం, హన్మాండ్ల సత్యనారాయణ, సర్వర్ పాషా, బుర్ర తిరుపతి, కొమ్ము కొమురయ్య, సదానందం తదితరులున్నారు.



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** లగచర్ల రైతులకు అక్రమ కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్‌డిగ్రీ ప్రయోగించి జైళ్లలోనిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేయడం దుర్గార్గమైన చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణచివేత విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, పట్టణఅధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు అడ్డగట్ల మురళి, ఆకునూరి శంకరయ్య, దార్నం అరుణ లక్ష్మి నారాయణ, అన్నారం శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, గుండ్లపల్లి పూర్ణ, కంచర్ల రవిగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.